ISSN:3048-5908 Impact Factor:5 6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

# తెలంగాణ విప్లవ కవిత్వం

డి.ప్రకాష్
పరిశోధక విద్యార్థి,ఓయూ.
9703144447

Received: 24/06/2026
Article Accepted: 24/07/2026
Published Online: 26/07/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.3.33

**సారాంశం**

ఈ వ్యాసం తెలంగాణ విప్లవ కవిత్వం ఆవిర్భావం, వికాసం మరియు సామాజిక ప్రభావాన్ని విశ్లేషిస్తుంది. 1969 తెలంగాణ ఉద్యమం, శ్రీకాకుళం సాయుధ పోరాటం వంటి చారిత్రక సంఘటనలు విప్లవ సాహిత్యానికి బలమైన పునాదిగా నిలిచాయని వివరిస్తుంది. దిగంబర కవిత్వం, తిరగబడు కవుల ఉద్యమం, విరసం స్థాపన విప్లవ భావజాల వ్యాప్తికి కీలక పాత్ర పోషించాయని చర్చిస్తుంది. చెరబండరాజు, వరవరరావు, గద్దర్ వంటి కవులు ప్రజా చైతన్యాన్ని తమ కవిత్వం ద్వారా బలపరిచిన విధానాన్ని విశదీకరిస్తుంది. రైతాంగ, కార్మిక, గిరిజన పోరాటాలు విప్లవ కవిత్వానికి జీవం పోశాయని పేర్కొంటుంది. సిరిసిల్ల, జగిత్యాల వంటి ఉద్యమాలు సాహిత్యాన్ని ప్రజా ఉద్యమాలతో అనుసంధానించాయని వివరిస్తుంది. విప్లవ కవిత్వం సామాజిక అసమానతలు, దోపిడీ, అణచివేతలను ప్రశ్నించే శక్తివంతమైన సాధనమని ఈ పరిశోధన నిర్ధారిస్తుంది. ప్రజల భాష, ప్రజల జీవితానుభవాలు విప్లవ సాహిత్యానికి ప్రధాన ఆధారాలుగా నిలిచాయని పేర్కొంటుంది. తెలంగాణ విప్లవ కవిత్వం ప్రజాస్వామ్య విలువలు, సమానత్వ భావనలను బలోపేతం చేయడంలో విశిష్ట పాత్ర పోషించిందని ఈ వ్యాసం విశ్లేషిస్తుంది.

**కీలక పదాలు:**తెలంగాణ విప్లవ కవిత్వం ,విప్లవ రచయితల సంఘం (విరసం) ,చెరబండరాజు ,రైతాంగ పోరాటాలు ,ప్రజా చైతన్యం

1969 లో తెలంగాణ నేల మీద సొంత రాష్ట్రం కావాలనే మొండిపట్టుతో, తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉద్భవించింది. ఈ ఉద్యమం ఓయూ విద్యార్థులలో చైతన్యం రగిల్చింది." ప్రత్యేక తెలంగాణ మా లక్ష్యం "

అంటూ నిరసన తెలిపారు. అది నచ్చని ప్రభుత్వం పోలీసుల చేత లాఠీ చార్జ్ చేయించింది. ఉద్యమం ఇంకా ఊపందుకుని ఉదృతమైంది, కార్చిచ్చులా ఎగిసి పడుతున్న సందర్భంలో ,దీనికి దాదాపు సమాంతరంగా, 1970 లో విప్లవోద్యమం పురుడుపోసుకుంది.అయితే విప్లవ కవిత్వోద్యమం పుట్టక మునుపు తెలంగాణ నేల మీద,1946-51 వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిన తరవాత తెలుగు సాహిత్యంలోకి స్తబ్దత చొచ్చుకోచింది. దాశరథి ,ఆరుద్ర ,వంటి కవులు, అభ్యుదయ బస్సు దిగి,మద్రాస్ చిత్ర పరిశ్రమ బస్సెక్కారు. అప్పటికే ఈ తెలంగాణ గడ్డ మీద పోరాటాలు భగ్గున వేడెక్కి చల్లబడ్డాయి.సరిగ్గా అదే సందర్భంలో 5G స్పీడ్ తో కొత్త నెత్తురులతో, ఉత్సాహంతో, అకస్మాత్తుగా, తెలుగు సాహిత్యం లోకి దూసుకొచ్చింది దిగంబర కవిత్వం(1965) దిగంబర కవులు (నిఖిలేశ్వర్- , నగ్నముని- , చెరబండరాజు- జ్వాలాముఖి- , మహాస్వప్న- , భైరవయ్య.) సుమారు మూడేండ్లు దాటి, తెలుగుసాహిత్యంలో గగ్గోలు పుట్టించి,సమాజంలోని అన్యాయాలను, అక్రమాలను అవినీతిని, దోపిడీని, ఆత్మవంచనను, మత మౌఢ్యాన్ని, దొంగల కామ గురువుల మోసాలను , బాహాటంగానే ప్రశ్నించారు.దుర్మార్గాలకు, జరుగుతున్న అక్రమాలకు కోపంతో తిట్లకు దిగారు.సాహిత్య,సామాజిక,రాజకీయాల రంగాల్లో గూడు కట్టుకున్న స్తబ్దతని పటాపంచలు చేసి . ముసుగు తొడుకున్న కుళ్లు సమాజాన్ని బట్టబయలు చేశారు. ఇంతకు ముందు ఇట్లాంటి కవిత్వం వచ్చినట్లు అయితే దాఖలాలేం లేవు. అందుకే ఆధునిక సాహిత్యంలో విద్యుత్ఘాతా కవి కవిత్వాంగా దిగంబర కవిత్వోద్యమాన్ని పిలవొచ్చు.ఒక సంచలనాన్ని సృష్టించిన కవులలో నగ్నముని, నిఖిలేశ్వర్, జ్వాలాముఖి, చెరబండరాజు 1970 జులై 4న విరసం ఏర్పడినప్పుడు అందులో చేరిపోయారు.

1967 లో శ్రీకాకుళం గిరిజన పోరాటం సాయుధ పోరాటంగా తయారైంది. శ్రీకాకుళం అంత పోలీసులు క్యాంపులేసుకుని కూర్చున్నారు. అడవిని జల్లెడ పడుతున్న సందర్భంలో సాహిత్యంలో యువకులైన కవుల్లో రచయితల్లో తీవ్రస్థాయిలో భావోద్వేగాలు పొడుచుకొచ్చాయి. అందుకే 1968-70 మధ్యకాలంలో వరంగల్లు నుండి లోచన్,వరవరరావు, ఎక్స్ రే,లాంటి కవులు తిరగబడు కవులుగా, అప్పటి సామాజిక పరిస్థితుల నుండి దిగంబర కవిత్వానికి భిన్నంగా పుట్టుకొచ్చారు.దిగంబర కవులు,తిరగబడు కవులు విప్లవ కవిత్వోద్యమానికి చూపుడువేలుతో రూట్ మ్యాప్ వేశారు.

**రచయితలకు సవాల్**

"రచయితలారా మీరెటు వైపు" అన్న ప్రశ్నకి ఆన్సర్ గా వి.ర.సం.పుట్టింది.

ISSN:3048-5908 Impact Factor:5 6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

("1970 ఫిబ్రవరి 1, 2 తేదీల్లో శ్రీశ్రీ షష్టిపూర్తి సభ జరిగింది. అంతకుముందే శ్రీకాకుళ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న కవి, రచయిత, కళాకారుడు సుబ్బారావు పాణిగ్రాహి 1969 డిసెంబర్ 22న బూటకపు ఎన్కౌంటర్ లో అమరుడయ్యాడు. ఆయనతో స్ఫూర్తిపొందిన విశాఖ విద్యార్థులు శ్రీశ్రీ షష్టిపూర్తి సభలో పంచిన 'రచయితలకు సవాల్' అనే కరపత్రం తీవ్ర సంచలనం రేపింది . ఆ చారిత్రక సందర్భం గురించి ఎన్.వేణుగోపాల్... "ఆ సభల్లో మొదటి రోజు, ఫిబ్రవరి 1న ఉదయం 9 గంటలకు పానగల్ బిల్డింగ్స్ లో తూమాటి దొణప్ప గారి అధ్యక్షతన 'సమాజం- సాహిత్యం' అనే అంశం మీద చర్చాగోష్ఠి మొదలైంది. వెల్చేరు నారాయణరావు సభికులకు స్వాగతం చెప్పారు. దొణప్ప అధ్యక్షోపన్యాసం తర్వాత తాపీ ధర్మారావు, కొడవటిగంటి కుటుంబరావు, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి ప్రసంగించారు. హనుమచ్ఛాస్త్రి ఉపన్యాసం అయిపోగానే మల్లంపల్లి కృష్ణారావు అనే ఆంధ్ర విశ్వవిద్యాలయ వైద్య విద్యార్థి వేదిక ఎక్కి 'విశాఖ విద్యార్థులు' ప్రచురించిన నాలుగు పేజీల కరపత్రం చదివారు. ఆ కరపత్రాన్ని సభలో పంచారు" అని రాశాడు.

('అరుణాక్షర అద్భుతం'; 'కొలిమి', 2020)

**విరసం-పుట్టుక**

1970 జులై 4 హైదరాబాద్ లో వి.ర.సం.ఏర్పడింది. శ్రీశ్రీ, వరవరరావు, కో.కు., చెరబండరాజు, నిఖిలేశ్వర్, జ్వాలాముఖి,రావి శాస్త్రి, కారా. వీళ్ళందరూ కలిసి విప్లవ రచయితల సంఘాన్ని ఏర్పాటు చేశారు.చెర విరసం వ్యవస్థాపక కార్యవర్గ సభ్యుడైనాడు . కార్యదర్శిగా 1971-72లో పనిచేశారు.విరసం మొదటి మహాసభ ఖమ్మంలో జరిగింది.ఈ సభలకు శ్రీకాకుళం నక్సల్బరీ పోరాటాలకు సపోర్ట్ చేస్తూ,'ఝంఝు' అనే కవితా సంకలనాన్ని తీసుకొచ్చారు. అప్పటిదాకా సంప్రదాయ పద్ధతుల మీద విరుకుపడ్డ చెర కవిత్వంలో సాహసోపేతమైన ధైర్యం నిండిపోయింది, చెర కవిత్వం అగ్గి సెగల్ని అంటిపెట్టుకొని,అక్షరానికి కాగే లావాని పూశాడు.ఆయన కవిత్వం మునపటిలా లేదు .ఇంకా పదునెక్కింది.ప్రజల సుఖ దుఃఖాలు తెల్వలంటే, ప్రజల తొవ్వలోనే నడవాలే ,అందుకే చెర ప్రజల కోసం పాటగాడయ్యాడు.

'కొలిమంటుకున్నది
తిత్తి నిండా గాలి
పోత్తంగా ఉన్నది'
నిప్పారి పోనికు -రామన్నా
పొద్దెక్కి పోనికు-లేవన్నా
..... ..... .....

ISSN:3048-5908 Impact Factor:5 6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

ఎరుపు కావాలింక
గుడిసేసు కోవాల
నీ బండి పట్టాలు -రామన్నా
కొత్తయే కావాల యినుమన్నా"

(రాజయ్య.అల్లం'.(సంపా). చెరబండరాజు సాహిత్య సర్వసం-1.2022:107). ఇదేం కాలక్షేపం కోసం రాయలేదు.ఇట్లాంటి కవిత్వం ఎలా పురుడుబోసుకుంటుందని కొంచం ఆలోచిస్తే కవి పడే సంఘర్షణ ఏమిటో?కవి భావజాలం ఏంటో? అవగతమవుతుంది.దాదాపుగా చెర విప్లవోద్యమం తో పాటుగా అన్ని సాహిత్య ప్రక్రియలని టచ్ చేశాడు. అట్లా రాసేవాళ్ళు అరుదు.అందుకే ప్రభుత్వనికి చేర తీవ్రమైన కవిగా మారాడు.పీడీ యాక్ట్ కింద అనేక సార్లు జైల్లో వేశారు.ప్రజా ఉద్యమలే లక్ష్యంగా పాటలు రాశారు.1972 లో చైనా ఎర్ర రంగస్థలం స్పూర్తితో 'జన నాట్య మండలి' ద్వారా ప్రజలలోకి వెళ్లే ఆచరణ మొదలైంది.అప్పుడే చెర పాటలలో నిప్పు భగ్గుమంది, శ్రమ జీవుల సాహిత్యం పల్లె పల్లెన మార్మోగింది.డప్పు డాన్సులు, పాటలు, ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లయి.గద్దర్, చేరబండరాజు పాటలు ప్రజల నాలుక మీద నాట్యమడాయి.పొలంలో పనులు చేస్తూ,వరి నాటుతూ ప్రజలు విప్లవ పాటల్ని గొంతెత్తి గుమ్మిగా కూడి పాడుకున్నారు. ముఖ్యంగా గద్దర్, చెరబండ రాజు పాటలు ప్రతి ఊళ్ళో ,పండగలప్పుడు మంచి ఊపుని ఉద్యమ భవజాలన్ని తీసుకొచ్చేవి.

1970 జూలై 4న విరసం ఏర్పడిన దగ్గర్నించి 2 జూలై 1982 చచ్చేదాక చెరబండరాజు చరిత్ర ,విరసం చరిత్ర విడదీయరానిది.

తెలుగు సాహిత్యంలో అత్యంత పాపులారిటీ ,క్రేజ్ కలిగిన రచయితల్లో శ్రీ శ్రీ, గద్దర్,చెరబండ రాజు.ముందు వరుసలో ఉంటారు.వాళ్ళ పాటలు దేశమంతా వ్యాపించాయి.విప్లవాల లోవ్వల్లో ఈ కవుల పాటలు వసంతపు కోయిల పాటలగా వినిపిస్తాయి.

ఇవాళ సాహిత్యలోకంలో విప్లవం అంటే తుపాకి పట్టడమో, ఆయుధాలు పట్టడమో ! అడవి బాట పట్టాడమో !అని అనుకునే వాళ్ళు లేకపోలేదు.నిజానికి అది ముమ్మాటికీ తప్పుడు ఆరోపణ,విప్లవ కవిత్వం మీద పనిగట్టుకొని వేస్తున్న నిందపూరిత దుర్వాఖ్యానం.సమాజంలో అభివృద్ధి నిరోధక భావాలను అభివృద్ధికర భావాలతో యుద్ధం చేయడం విప్లవమే అవుతుంది. భావజాల రంగంలో విప్లవ కవిత్వం చేసేపని ఏమిటంటే , సమాజంలో మార్పు కోసం విప్లవం కోసం పాటుపడడమే. అయితే విప్లవోద్యమాన్ని అణచివేత చర్యలతో తుదముట్టించడం కుదరదు.తుపాకీ గురి పెట్టిన,ఉరికంబం ఎక్కించిన ఆ భావజాలం చావదు.

ISSN:3048-5908 Impact Factor:5 6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

("విప్లవకవిత్వం స్వానుభూతి చేత పుట్టవచ్చు. సహానుభూతి చేత పుట్టవచ్చు. విప్లవ పోరటంలోగాని విప్లవ పోరాట కార్యక్రమాల్లో గాని, పాల్గొంటూ విప్లవ కవిత్వం రాయవచ్చు. కానీ వీటన్నిటి మించినది ఒకటి ఉంది.-మసనవ జీవనంలో జరిగే అన్యాయాన్ని నీతిని ధైర్యంతో ఎదుర్కొంటూ పలాయితుడు కాకుండా రాజీతత్వానికి లొంగకుండా నానాబాధలు అనుభవించే జీవి ఒక్కడున్నాడని ఎవరూ మరచిపోకూడదు.అన్యాయభరిత జీవితం మీద వాడు ఎప్పుడూ తిరుగుబాటు చేస్తూ ఉంటాడు.స్వాభావికంగా న్యాయ పక్షం వైపే నిలుస్తుంటాడు.దెబ్బలు తింట్టుంటాడు; తనకు జరిగే అన్యాయాన్ని పరులకు పరులకు జరిగే అన్యాయాన్ని సహించలేడు.; ఉభయ సందర్భాలోనూ తిరుగుబాటు చేస్తాడు.పోరాటానికి దిగుతాడు, ఇది జీవితం మీద నేరుగా చేస్తున్న తిరుగుబాటు. ఇది పునాది గత విప్లవం.") జగన్నాథం. పేర్వారం ." అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు 1987 :23") ఇవాళ్టి దోపిడీ వ్యవస్థ లో, శవాసనం వేసుకుసున్న రాజకీయ బడా బాబుల ఆగడాలని ఎండగట్టే, రాజీ లేని వైఖరితో నిజాయితీగా ఎదుర్కుకునే సత్తువ విప్లవ రచయితలో తప్పనిసరిగా ఉండాలి.సమాజంలో దోపిడీ ఉన్నంతకాలం విప్లవోద్యమం ఉంటది.ఏది రాజ్యాన్ని కలవరపెడుతుందో, ఏది అన్ని రకాల దోపిడీ, అసమానత, అణచివేతలను వ్యతిరేకిస్తుందో!ఏది ప్రజలు విప్లవ కవుల్ని ప్రేమించేలా చేస్తోందో ! అదే విప్లవోద్యమం.ఎప్పుడైనా సరే మనిషిని, సమాజాన్ని సమూలంగా మార్చి శ్రేయో భావలనల వైపు నడిపించడం విప్లవమే.ఇంకా అర్థం కావాలంటే ఈ దేశంలో కుల, మత, వర్గ,లింగ భేదాలు కొంచం లేకుండా, అందరికీ సమాన అవకాశాలు ఇస్తూ, విద్య, వైద్యం,నీరు అందినప్పుడు, పౌరులు వారి అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించే హక్కుని కలిగి , పత్రికా స్వాతంత్ర్యం ఉండి,పేదరికం లేకుండా , సంపద అంత అంబానీ, టాటా ,బిర్లా జేబులో కేంద్రీకరణ కాకుండా అందరికీ సమానంగా ఉంటూ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం.ఉంటే చాలు అది విప్లవమే. కాకపోతే విప్లవాన్ని అణచటానికి ప్రభుత్వం నిన్నైనా చంపుతుంది.లేదా దేశ ద్రోహివని ఆమోదించడానికి ,నమోదు చెయ్యడానికి ఎక్కువ సమయం పట్టదు. విప్లవం మండే ప్రశ్నల అమ్ముల పొది. అది ఉన్న చోట ,సంకెళ్లు నిషూ కాస్తాయి.

ప్రత్యేకంగా తెలంగాణ విప్లవ కవిత్వంలో శిల్ప పరంగా, వస్తు పరంగా చాలా వైవిధ్యమైన మార్పు కన్పిస్తోంది. విప్లవ కవిత్వంలో దళిత, స్త్రీ అస్తిత్వవాద వ్యక్తీకరణలు కూడా ఇక్కడ ఉధృతమైనాయి. అభివ్యక్తిలో బోల్డంత మార్పు వచ్చింది. సాంస్కృతిక వికాసాన్ని కోరుకునే ఈ విప్లవం సాహిత్యాన్ని జాతిజీవితంలో ప్రధానాంగం చేసింది.

ISSN:3048-5908 Impact Factor:5 6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

విప్లవ కవిత్వంలో సాదాసీదా మాములు ప్రజలే గొప్ప కవులుగా, రచయితలుగా,ఎదిగారు. ప్రజల లో నుండే కవులను తయ్యారుచెయ్యడం లో విప్లవ భావజాలం కనిపిస్తుంది.సమకాలీన సాహిత్య ప్రక్రియపైన,ధోరణుల పైనా, ప్రభావాన్ని చూపిస్తూ విప్లవ కవితోద్యమం పురోగమిస్తుంది.

**సిరిసిల్ల,జగిత్యాల భూపోరాటాలు విప్లవ కవిత్వం**

భూమి కోసం భుక్తి కోసం అంటూ నక్సల్బరీ శ్రీకాకుళం పోరాట గాలులు ఉత్తర తెలంగాణని చుట్టుముట్టాయి.ఆదిలాబాద్,కరీంనగర్ జిల్లాలల్లో భూస్వామ్య వ్యతిరేక తిరుబాటు తీవ్రస్థాయిలో ఎగిసిపడుతుంది.1974 లో ర్యాడికల్ విద్యార్థి సంఘం ఏర్పడ్డది.ఈ సంస్థ విప్లవోద్యమాన్ని విస్తృతంగా ప్రచారం చేసింది.1978 లో 'గ్రామాలకు తరలిరండి' క్యాంపెయిన్ పెట్టారు.దీనికి అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు ,గ్రామాల్ని పోరాటం వైపు మళ్లించారు. దొరల దోపిడీ తగ్గాలంటే, భూస్వామ్య వ్యతిరేక పోరాటానికి సిద్ధం కమ్మని శ్రమ జీవుల హృదయాల్లో విప్లవ భావాల్ని మొలకెత్తించారు. ఈ క్యాంపెయిన్ 1985 దాకా నడిచింది.ప్రభుత్వం ఒక్కసారిగా నిర్బంధం విధించింది. సిరిసిల్ల ,జగిత్యాల ప్రాంతాలను ఆధీనంలోకి తీసుకొని,అడవుల్లోనే క్యాంపులు పెట్టి ,అదనపు బలగాలను రప్పించి, ఎన్కౌంటర్ చెయ్యడం మొదలుపెట్టారు. ఒక వైపు నిర్బంధం అమల్లో ఉన్నప్పటికీ,1978 సెప్టెంబర్ 8 నాడు జగిత్యాల జైత్రయాత్ర జరిగింది.దాదాపు ముప్పై వేల మంది పైకెత్తిన ఎర్ర జెండాలతో ఊరు ఊరంతా ఎర్రబారింది. జననాట్యమండలి కళాకారుల విప్లవ కవుల గీతాలు, కేకలతో నినాదాలతో దిక్కులు పిక్కటిల్లాయి. ఎర్ర సైన్యం నిర్వహించిన లాంగ్ మార్చ్ తో జగిత్యాల దన్నుమని దద్దరిల్లింది.భూస్వామ్య వ్యవస్థని దింపేసి,ప్రజలకు బాధ్యతలు అప్పగించారు.దీంతో దొంగ దొరల దౌర్జన్య రాయకీయం శిలువకెక్కింది. వెల్లువెత్తుతున్న ప్రజా వుద్యమాలు ,ఒకే సమస్యతో కూడిన పోరాటం చెయ్యవు. ఆ పోరాటం వెనకాల తీవ్రమైన హింస, వెట్టిచాకిరి, అణచివేత ఇవన్నీ కారణంగా ఉంటాయి .1977 లో ఆదిలాబాద్, బెల్లంపల్లి లో రైతు కూలిలు, సింగరేణి బొగ్గు యాజమాన్యం తో పోరాటానికి సిద్ధపడ్డారు.దీంతో భూస్వాములు వణికిపోయారు.పోరాటం ఎవరూ చేస్తున్నారో ?గమనించి జగిత్యాల ప్రాంతానికి చెందిన'పోశెట్టి' ని సిరిసిల్ల ప్రాంతానికి చెందిన లక్ష్మి రాజాం ను చంపేశారు.ఈ రెండు హత్యాలైనప్పటికి పోరాటం చల్లబడలేదు ఇంకా భగ్గుమంది.

1981 ఏప్రిల్ లో ఇంద్రవెల్లిలో ఆదివాసీలు కలిసి 'గిరిజన రైతు సంఘం' సభ ని ఏర్పాటు చేశారు. ముందే ఇన్ఫర్మేషన్ ఉన్న పోలీసులు వచ్చిన ప్రజలపై పోలీస్ బలగాలు లాఠీచార్జి చేశారు.70 మందికి పైగా ఆదివాసీల రక్తం నేలను తడిపింది.వందల మంది గాయపడ్డారు.ఈ పోరాటం మెల్లగా

ISSN:3048-5908 Impact Factor:5 6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

వరంగల్,ఖమ్మం,నిజామాబాద్ దాకా పాకింది.ఉత్తర తెలంగాణ అంతటా భూ ఆక్రమణ పోరాటం పెద్ద ఎత్తున జరిగింది.ఆదిలాబాద్ ,నిజామాబాద్, వరంగల్,కరీంనగర్,ప్రాంతాల్లో కొన్ని వేలా ఎకరాల పట్టా,పోడు భూముల్ని ,విప్లవోద్యమ పుణ్యమా ! అని ప్రజలు భూమిని పొందుకున్నారు.ఈ పోరాటాలన్నీ తర్వాత కాలంలో నానాటికీ విస్తృతమవుతూ ప్రజా, వర్గ పోరాటాలు తెలుగు సాహిత్యాన్ని మలుపు తిప్పాయి. అందుకే అల్లం రాజయ్య ఇలా అంటాడు.

"ఈ కాలంలో రైతాంగ పోరాటాలు సాహిత్య ఎజెండా మీదికి వచ్చాయి.వర్గ పోరాటం సాహిత్యంలో ఒక బలమైన వ్యక్తీకరణగా,విప్లవ సాహిత్యంగా రూపుదిద్దుకున్నది.వస్తువులో,శిల్పంలో ,భాషలో సాహిత్యం ప్రజా స్వభావాన్ని సంతరించుకుంది.

("నక్సల్బరీ భారత విప్లవ పంథా;2017:113)

అంటూ విప్లవ కవిత్వన్నీ ప్రజా పోరాలతో ,వర్గ పోరాటాలతో పరిమాణాత్మక మార్పు, గుణాత్మక దశను చేరిందని అన్నారు.

దొంగ దొరల ,భూస్వాముల పెత్తనాన్ని , అహంకారానికి ,ఆధిపత్యాన్ని అణగదొక్కడనికి ,సిరిసిల్ల, జగిత్యాల ప్రజలు సంసిద్ధులైనరు.రైతాంగమంతా భూస్వాములకు ఎదురు తిరిగారు.

వరవరరావు 1980 ఆగస్టు లో ' భవిష్యత్ చిత్రపటం' లో 'మరో ఝంఝ' కవిత్వం లో ప్రజల పోరాటాన్ని, చిత్రీకరించాడు.

"మరో ఝంఝ మహా ఝంఝ
తెలంగాణ గుండెల్లో కెరలింది
సళ్ళు తిరిగి గోదావరి
అదే మట్టి బతుకు వెట్టి
తుద ముట్టగా తరలించి
ఆవలించి ఆదిలాబాదు
కళ్ళు తెరిచి కరీంనగర్
ఒళ్ళు విరిచి నిలిసినపుడు
కాళ్ళ కింద మట్టి ఎగసి-దొరల
కళ్ళల్లో చిల్లింది"

(వరవరరావు.'భవిష్యత్ చిత్రపటం'.1986:03)

ప్రజలు పోరాటం చేస్తున్నప్పుడు ,వారు చూపించే పోరాట పటిమను , వరవరరావు ప్రజల వైపునుంచి నిర్వచించాడు.

ప్రజల భాషలో అల్లం వీరయ్య రాసిన పాట ,ప్రతి ఊరు పాడుకున్నది.పల్లెల్లో మైక్ లో పెట్టి మరి ఈ పాటని పాడుకున్నారు, ఈ పాట మీద డ్యాన్స్ చేసింన్రు. ఈ పాట జగిత్యాల జైత్రయాత్ర లో వేదికగా నిలిచింది.అల్లం నారాయణ పాడుతుంటే ,ప్రజలు పూనకం వచ్చి గంతులేశారు. ఈ పాట విప్లవ కవిత్వంలో అగ్రశిఖరాన్ని తాకిన పాట "

"ఎర్రజెండెర్రజెండెనియలో
ఎర్రెర్రనిది జెండెన్నియలో
పేదల పాలిటెనియ్యలో
మరి పెన్నిది ఈ జెండెన్నియలో
ఆగదు ఆగాదెన్నియలో
పోరాటామాగా దెన్నియలో
పోరూ మార్గం లెన్నియలో
మరి నువ్వూ నేనూ ఎన్నియలో"

("జనానాట్య మండలి పాటలు;1979:13")

ప్రజల వైపు అన్నలున్నారని ,పోరాటాన్ని విప్లవ గుండెల మీద ఎగరేశాడు

పొద్దును లేపి,నాగలిని భుజాన మోసి,దున్ని ,ఎండలో చెమటలతో తడిసిన శరీరంతో ,పంటను చూస్తూ ,కలలు కన్న రైతుకు దొర వచ్చి తన్ని, భూమిని లాక్కున్నాడు.అణిచివేత ఎంతో కాలం సాగాదు.ప్రజలు చైతన్యవంతులై తిరగబడుతారు.ఇక దొరల పెత్తనం సాగదని, దొర ఏందిరో వాని పెత్తనం ఏందిరో అని ఎదురించారు. ఇవ్వని చూసి 'గూడ అంజయ్య'

'ఊరు మనదిరా' అని గొంతెత్తాడు.

ఊరు మనదిరా!ఈ వాడ మనదిరా!
పల్లె మనదిరా! ప్రతి పనికి మనంరా
సుత్తె మనది! కత్తి మనది
పలుగు మనది! పార మనది"

("జనానాట్య మండలి పాటలు;1979:23)

ISSN:3048-5908 Impact Factor:5 6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

అంటూ ఊరు వాడల్ని మార్మోగించిన పాట

శ్రమ జీవుల బుక్కెడు బువ్వను కూడా నోటికందకుండా గుంజుకునే దొరల అహంకారాన్ని, ప్రశ్నిచిన పాట ఇది.

ఉస్మానియా యూనివర్సిటీ లో మతోన్మాద గుండాల చేతుల్లో హత్యకు గురైన జార్జిరెడ్డి ని,కామ్రేడ్ రాజారాం, బొమ్మారెడ్డి స్నేహాలత,జనార్దన్, జంపాల చంద్రశేఖర ప్రసాద్,నర్సింహారెడ్డి,వంటి విద్యార్థుల అమరుల వీరుల్ని స్మరిస్తూ గద్దర్ రాసిన పాట ఇది

భూమి కొరకు భుక్తి కొరకు

మన దేశ విముక్తి కొరకు

సాగే ప్రతి పోరులోన

సాహసులై పోరాడిన

విద్యార్థి వెలుగులార

కోట్లాది శ్రమజీవుల

లాల్ సలామ్ లాల్ సలామ్"

(గద్దర్ పాటలు;1981:01") బూటకపు ఎన్ కౌంటర్ లో మరణించిన అమరవీరుల త్యాగల్ని ,తరతరాలకు స్పూర్తి రగిల్చేలా ఈ పాట ఊపందుకుంది.

జగిత్యాల పోరాటాన్ని అక్షరాలకెక్కించాడు .ప్రజల పక్షాన, ఉద్యమాల పక్కన నిలబడ్డాడు.పోరాట దారిని కవిత్వంలో పరిచాడు.అలిశెట్టి ప్రభాకర్

" తమ్ముడూ తమ్ముడూ

నువ్వొచ్చేటప్పుడు

పిడికెడు

కల్లోలిత ప్రాంతాల మట్టినైనా

తీసుకురా.....

పోరూ దారిలో

నేలకొరిగిన

ఒక వీరుని జ్ఞాపకమైనా

మోసుకురా.....

ISSN:3048-5908 Impact Factor:5 6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

మళ్ళీ మళ్ళీ నాకు
జగిత్యాల గుర్తొస్తుంది
జైత్రయాత్ర నను
కలవరపెడుతుంది"

("మరణం నా చివరి చరణం కాదు;1994:01")

విప్లవోద్యమ చరిత్రలో మైలు రాయిగా నిలిచిపోయిన జగిత్యాల జైత్రయాత్ర గాయల్ని తడుముకున్నాడు.అలిశెట్టి.

**ముగింపు**

"తెలంగాణా రైతాంగ పోరాటాన్ని మన సాహిత్యం ప్రతిఫలించినదానికిన్నీ శ్రీకాకుళ పోరాటాన్ని ప్రతిఫలించినదానికిన్నీ కాస్త తేడా ఉంది.తెలంగాణా పోరటంలోని విప్లవ చైతన్యాంశాన్ని గుణాత్మకంగా పెంచుకొని వచ్చినవే నక్సల్బరీ శ్రీకాకుళ పోరాటాలు."

"(రామకోటి శాస్త్రి.కేతవరపు.2002:230")

తెలంగాణ సాయుధ పోరాటం భూమి కోసం భుక్తి కోసం,విముక్తి కోసం సాగింది.ఇదొక్కటే కాదు బెంగాల్,బిహార్,ఉత్తరప్రదేశ్, రాష్ట్రాలు భూస్వాముల వ్యతిరేక పోరాటాలు జరిపాయి.ఇట్లాంటి పరిస్థితులలో నక్సల్బరీ శ్రీకాకుళ పోరాటానికి ,తెలంగాణ సాయుధ పోరాటం స్ఫూర్తిని నింపింది.పోరాటానికి కావాల్సిన బలమైన పునాదిని, నిర్మాణాన్ని ఇచ్చింది.

**గ్రంథ సూచిక**


వరవరరావు. *భవిష్యత్ చిత్రపటం*. హైదరాబాద్: సృజన ప్రచురణలు, 1986.

అల్లం రాజయ్య (సంపా.). *చెరబండరాజు సాహిత్య సర్వస్వం*. సంపుటి–1. హైదరాబాద్: విరసం ప్రచురణలు, 2022.

గద్దర్. *గద్దర్ పాటలు*. హైదరాబాద్: జననాట్య మండలి ప్రచురణలు, 1981.

జగన్నాథం, పేర్వారం. *అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు*. హైదరాబాద్, 1987.

రాజయ్య, అల్లం. *నక్సల్బరీ భారత విప్లవ పంథా*. హైదరాబాద్, 2017.

కేతవరపు రామకోటి శాస్త్రి. *తెలుగు సాహిత్య విమర్శ*. హైదరాబాద్, 2002.

శ్రీశ్రీ. *మహాప్రస్థానం*. హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, పునర్ముద్రణ.

శ్రీధర్, వెల్దండి. *ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కవిత్వం*. హైదరాబాద్: తెలంగాణ సాహిత్య అకాడమీ, 2017.

ప్రతాపరెడ్డి, కాసుల. *తెలంగాణ సాహిత్యోద్యమాలు.* హైదరాబాద్: తెలంగాణ ప్రచురణలు, 2015.

యాకూబ్. *తెలంగాణ సాహిత్య విమర్శ.* హైదరాబాద్: మాధ్యమం ప్రచురణలు, 2008.

ఎన్. వేణుగోపాల్. *లేచి నిలిచిన తెలంగాణ.* హైదరాబాద్: స్వేచ్ఛా సాహితి, 2010.

ఎల్లూరి శివారెడ్డి. *తెలంగాణ కవిత కల్హారాలు.* హైదరాబాద్: తెలంగాణ సారస్వత పరిషత్, 2020.